

Cover Page

www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:9(1), September: 2022
Online Copy of Article Publication Available (2022 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2022
Publication Date:10th October 2022
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf


# పాకుడురాళ్ళు - రావూరి భరద్వాజ


డా. నందవరం మృదుల,

అసోసియేట్ ప్రొఫెసర్ - తెలుగుశాఖ,

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల - బేగంపేట, హైదరాబాద్.

nmrudula1969@gmail.com +919441408393.


ఆధునిక సమాజంలోని ఆబాలగోపాలాన్ని ప్రభావితం చేసే అనేక అంశాలలో చలనచిత్రం ప్రధానమైనదన్నది నిర్వివాదాంశం. సంస్కృతీసంప్రదాయాలను, మానవ మనుగడ, జీవనశైలి తదితర అంశాలన్నింటిలో చలనచిత్రరంగం వేసే ప్రభావం సామాన్యమైనదేమీకాదు. సినిమాలలోని హీరో, హీరోయిన్లు, విలన్లు, క్యారెక్టర్ యాక్టర్లను కూడా తమ స్ఫూర్తిప్రదాతలుగా భావించే వ్యక్తులున్నారు. పూర్తిగా తెరముందు కనిపించే వీరు ఒక పక్క; తెరవెనుక ఈ పరిశ్రమను అంటిపెట్టుకుని జీవిస్తున్న కార్మికులు మరొకపక్క. ఈ రెండువైపులా శాసించే దర్శకనిర్మాతలు, రాజకీయ నాయకులు తదితరులు మొదలైన వారందరూ కలిసి నడిపిస్తున్న ఈ చలనచిత్రరంగం మానవ జీవితాన్ని ఎటువైపుకు తీసుకొని వెళుతుందో తమదైన శైలిలో రచించిన వారు రావూరి భరద్వాజగారు.

కథలల్లో, నవలల్లో, 'సినిమా' అనేది చాలా పెద్ద కాన్వాసు! అయితే శ్రీశ్రీ అన్నట్లు - ఇతిహాసపు చీకటికోణంలో అట్టడుగున పడ్డ కథలు ఎన్నో సినీ పరిశ్రమలో ఉంటాయి. వీటిని అత్యంత వాస్తవంగా ప్రతిభావంతంగా ఆవిష్కృతం చేసిన నవల 'పాకుడురాళ్ళు'. ''భరద్వాజ సాహిత్యమంతా ఒక ఎత్తు, ఆ నవల ఒక ఎత్తు అన్నట్లు గుర్తింపబడి, జ్ఞానపీఠ అవార్డు ముచ్చటగా అందుకున్న మూడో తెలుగు వ్యక్తిగా భరద్వాజగారు కీర్తి పొందడానికి ఆలంబనమైన రచన అది. (నవలాకృతి. పుట.5) **మాయజలతారు** అని రావూరిగారు పెట్టిన పేరును శీలావీర్రాజుగారు కృష్ణాపత్రికలో ప్రచురింపబడుతున్నప్పుడు **'పాకుడురాళ్ళు'**గా మార్చారు.

జ్ఞానపీఠ అవార్డును ప్రముఖ పారిశ్రామికవేత్త 'సాహు శాంతి ప్రసాద్ జైన్' 1961లో ప్రారంభించారు. ఈ అవార్డు నామినేషన కోసం భారతదేశంలోని అన్ని ప్రాంతాల సాహిత్య నిపుణులు, విమర్శకులు, ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారు, విశ్వవిద్యాలయాలు, సాంస్కృతిక, భాషా సంస్థలు తమ తమ రచనలను పంపుతాయి. ప్రతి మూడు సంవత్సరాలకు ప్రతీ భాషకు ఒక సలహామండలిని ఏర్పరచి, అందులో ముగ్గురు సాహిత్య విమర్శకులను, పండితులను సభ్యులుగా నియమిస్తారు. మారిన

Cover Page

www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:9(1), September: 2022
Online Copy of Article Publication Available (2022 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2022
Publication Date:10th October 2022
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

నిబంధనల ప్రకారం గత ఇరవై సంవత్సరాలలో ప్రచురితమైన పుస్తకాలను జ్ఞానపీఠ పురస్కారానికి ఎంపిక చేయాలని నిర్ణయించారు. పాకుడురాళ్ళు నవల మొదటిసారిగా 1978వ సంవత్సరంలో పుస్తకరూపంలో ముద్రించారు. భరద్వాజగారికి 2012లో జ్ఞానపీఠ పురస్కారం పుస్తకం ప్రచురింపబడిన 34 సంవత్సరాలకు లభించింది. 'పాకుడురాళ్ళు' 1960 నాటి కథ. రచయిత కాలం వెంట నడిచి సినీపరిశ్రమ సంగతులను వాస్తవనేత్రంతో దర్శింపచేశారు.

## 1. నేపథ్యం:

18వ శతాబ్దం నుండి తమ కాలంలోని సామాజిక సంక్లిష్టతలూ, మనిషి సహజీవనం చేస్తున్న బహిరంతర సమస్యలూ ఇతివృత్తాలుగా కలిగిన విశిష్టమైన నవలలు చాలా వచ్చాయి. ఉన్నవ వారి మాలపల్లి, మొక్కపాటి బారిస్టర్ పార్వతీశం, చలం మైదానం, విశ్వనాథ వేయిపడగలు, అడవి బాపిరాజు నారాయణరావు, బుచ్చిబాబు చివరకు మిగిలేది, రావిశాస్త్రి అల్పజీవి, గోపీచంద్ అసమర్థుని జీవయాత్ర, ఉప్పల లక్ష్మణరావు అతడు-ఆమె, కొడవటిగంటి కుటుంబరావు చదువు, జి.వి. కృష్ణారావు కీలుబొమ్మలు, శారద మంచీచెడూ, ఆళ్వారుస్వామి ప్రజల మనిషి; మహీధర కొల్లాయిగట్టితేనేమి, శ్రీదేవి కాలాతీతవ్యక్తులు, నోరి నరసింహశాస్త్రి రుద్రమదేవి, చిలకమర్తి గణపతి, మల్లాది రామకృష్ణశాస్త్రి కృష్ణాతీరం... మొదలైనవి ఆయాకాలాలలో వెలువడిన ప్రసిద్ధ నవలలు. ఇవేకాక శరత్, రవీంద్రుడు, ప్రేమ్ చంద్ వంటి వారి అనువాద నవలల పరంపర ఉన్నది. ఆ డిటెక్టివ్ నవలల ప్రవాహం ఆ తరువాత 1960లు వచ్చేసరికి నవలారచనల్లో మార్పులొచ్చాయి. వాస్తవచిత్రీకరణ ప్రధానంగా సాగే నవలాకాలం అది.

మహిళాభ్యుదయం, స్త్రీ విద్య, స్త్రీ సంక్షేమం, సాంఘిక సమానత్వం వంటివన్నీ పత్రికా ప్రకటనలు, ప్రచారం వరకే పరిమితమైపోతున్న వైనం కారణంగా ఆ స్థితిగతుల పట్ల తీవ్రమైన అసంతృప్తి, నైరాశ్యం కలిగింది. రంగనాయకమ్మ బలిపీఠం ఒక ఉదాహరణ మాత్రమే. ఈ నేపథ్యంలో అనేకమైన నవలలు వచ్చాయి. కోడూరి కౌసల్యాదేవి 'చక్రభ్రమణం' తెలుగు నవలా ప్రస్థానం ఒక పెద్ద మలుపు. మానవ సంబంధాల్లో ముఖ్యంగా స్త్రీ పురుష సంబంధాల్లో అప్పటి వరకూ, బయటపడని వైరుధ్యాల తుట్టెని కదపడం, మనసుల్లో తెలియని వెలితి, ప్రవర్తనలో తత్తరపాటు, భార్యాభర్తల మధ్య అపార్థాలు, అనుమానాలూ ఉద్రేకాలూ అన్నీ కలగలసిన గతీ, మనఃస్థితీ చిత్రణ ఆలోచనలు చేస్తే ఆ తరువాత యద్దనపూడి సులోచనారాణి రచనలు ఆనాటి పాఠకులను ఉర్రూతలూగించాయి. నవలా రచనలో రచయిత్రులు ప్రత్యేకస్థానాన్ని ఆరాధ్యభావనని అందుకున్నారు.

Cover Page

www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:9(1), September: 2022
Online Copy of Article Publication Available (2022 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2022
Publication Date:10th October 2022
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

ఇదంతా నవలా సాహిత్య నేపథ్యమైతే సాంస్కృతిక నేపథ్యాన్ని పరిశీలిస్తే పౌరాణిక, సాంఘిక, చారిత్రక నాటకాలు ఒక ప్రక్క మరోప్రక్క హరికథలు, బుర్రకథలు, జానపద కళాప్రదర్శనలు, తోలుబొమ్మలాటలు, యక్షగానాలు విస్తృతంగా జనాదరణ పొందుతున్న కాలమది. క్రమక్రమంగా ప్రజానాట్యమండలి, ఆంధ్రనాటక కళాపరిషత్ ప్రదర్శనలు విస్తరించాయి. పరిషత్తుల పోటీలు జరిగాయి. కన్యాశుల్కం, మాభూమి, ముందడుగు, తుఫాన్, ఛైర్మన్, నేరమూ - శిక్ష, గాలిమేడలు వంటి నాటకాలు సమాజంలోని భిన్నకోణాలను ప్రతిఫలింజేసాయి – ఆత్రేయ, పినిశెట్టి, అనిసెట్టి, రావిశాస్త్రి, చలం - మొదలైన రచయితల సాంఘిక నాటకాలు సామాజిక చైతన్యాన్ని కలిగించాయి. ఇటువంటి నవలా, నాటకాల సాహిత్య సాంస్కృతిక నేపథ్య రంగంలో 1950-70ల మధ్యకాలం సినిమారంగానికి స్వర్ణయుగం అని పిలవవచ్చు.

ఎన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు కలిసి నటించిన 'పల్లెటూరి పిల్ల' నుండి ఎన్నో సినిమాలు బాక్సాఫీస్ దగ్గర విజయయాత్ర చేసాయి. పెళ్ళి చేసి చూడు, దేవదాసు, అగ్గిరాముడు, జయసింహ, విప్రనారాయణ, అనార్కలి, మిస్సమ్మ, తెనాలి రామకృష్ణ, చిరంజీవులు, ముద్దుబిడ్డ, మాయాబజార్, పాండురంగమహత్యం, మహాకవి కాళిదాసు, గుండమ్మకథ, రక్తసంబంధం, భీష్మ, డాక్టర్ చక్రవర్తి, రాముడు-భీముడు... ఇలా ఎన్నెన్నో... శతదినోత్సవాల మీద శతదినోత్సవాలు -ఆబాల వృద్ధులు ఒక ఆనంద ఆహ్లాద వినోద పారవశ్యంలో తేలిపోయిన రోజులు అవి. ఆయా సినిమాల్లోని పాటలు, డైలాగులు, మేనరిజమ్స్ జనం నోళ్ళల్లో నానటం – పౌరాణికాలు, జానపదాలు, సాంఘికాలు... అన్నింటినీ ప్రజలు ఆదరించారు. సినిమా ఒక - ప్రజల నిత్యావసరంగా, దైనందిన కృత్యంగా, అసలు వారి ఉచ్ఛ్వాసనిశ్వాసల్లోనే నిలిచిందంటే అతిశయోక్తి కాదు. లవకుశ 470 రోజుల వరకూ ఆడిందంటే, 2 కోట్లమంది చూశారంటే – ఎంతటి ఆదరణో అర్థం చేసుకోవచ్చు. పాతాళభైరవి వచ్చినప్పుడల్లా విజయవాడలో శతదినోత్సవం చేసుకున్నదని చెప్పుకొనేవారు. రోజుకు ఆరు ఆటలు, ఐదు ఆటలు, మూడు ఆటలతో శతదినోత్సవాలు... ఊరూరా ఆ ఉత్సవాలకు నటీనటులు, దర్శకనిర్మాతలు తరలిరావటం, ఆట మధ్యలో వారు స్టేజి మీద నిలిచి ప్రత్యక్షంగా కనపడడం, ప్రేక్షకులకు అదంతా ఒక మత్తు, ఒక రంగుల దృశ్యం. ఎవర్ని కదలించినా సినిమా కబుర్లు, ఆ వూళ్ళో ఫలానావారు సినిమాల్లో చేరారనీ, చేరి వెలిగిపోతున్నారనీ, ఇవే సంగతులు. వదంతులూ! ఇదంతా సాంస్కృతికంగా సినీరంగ స్వప్నాన్ని యువతీయువకుల మనసుల్లో అహరహస్మరణగా కళ్ళల్లో ఆరాధనగా చేసేసింది. ప్రతి యువతీ తానొక హీరో కావాలనీ కలవరింత, కల మాత్రమే కాక ఆ ప్రయత్నానికి ఉద్యుక్తులవడం, మద్రాసుకు ప్రయాణం కట్టడం – ఇదీ దృశ్యం (నవలాకృతి. పుట. 27)

సంస్కృతీ, నాగరికత, శాస్త్ర సాంకేతిక విజ్ఞానాభివృద్ధి కాలక్రమంలో పరిణామం చెందుతుంటాయి. పాత నీరుపోయి కొత్తనీరు వస్తూ ఉంటుంది. అయినా పాత కొంత ఉంటుంది. 1960ల నుండి నేటి 2026 వరకూ ఉన్న కాలంలో జరిగిన సంఘటనలు

Cover Page
www.ijmer.in
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:9(1), September: 2022
Online Copy of Article Publication Available (2022 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2022
Publication Date:10th October 2022
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

అన్నీ చారిత్రక వాస్తవాలుగా ప్రపంచీకరణ మూలంగా నిలుస్తాయి. ఆశయపరంగా చూచినప్పుడు ప్రపంచీకరణానికి సమానత్వమే మూలసిద్ధాంతం. ఆర్థిక ప్రపంచీకరణ ద్వారా బడుగుదేశాల్లో పేదరిక నిర్మూలనకు బాటలు పడాలి. స్త్రీల పట్ల వివక్ష పోవాలి అన్ని దేశాల్లోనూ పర్యావరణ పరిరక్షణకు దోహదం జరగాలి. వస్తు మార్పిడి, ఉత్పత్తి పెంపుదల ద్వారా చిన్నదేశాలకి ఆర్థికంగా బలోపేతం కావాలి. గ్లోబల్ విలేజ్ అన్నభావనలో ప్రభుత్వాల మధ్య ప్రజల మధ్య, వ్యవస్థల మధ్య సమన్వయం సాధింపబడాలి. ఆ విధంగా ఈ గ్లోబలైజేషన్, ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్ అనేది ఒక అభివృద్ధి నమూనా ప్రణాళిక. కానీ వాస్తవంలో జరిగింది జరుగుతుంది వేరు. రాజకీయ ఆర్థిక, సామాజిక పరిణామాలు విభిన్నంగా సాగాయి. నగరీకరణ, యాంత్రీకరణ, విజృంభించి కుటుంబ సంబంధాలు స్త్రీ పురుష సంబంధాలు, విద్య-వైద్యం అన్న కార్పొరేట్ పరం అయ్యాయి. కుటుంబ జీవన సంస్కృతీ వసుధైక కుటుంబ ఆదర్శం కనుమరుగైపోయాయి. అభిమానం, ఆప్యాయత, కరుణ, ఆదరణ మొదలైనవి విలువలేని సెంటిమెంట్లుగా మారిపోయాయి. మొత్తం మీద మానవీయ విలువలకు పెద్ద అఘాతం ఏర్పడింది.

ఇటువంటి జీవన విధానమే సినీరంగాన్ని ప్రభావితం చేసింది. శాస్త్ర సాంకేతికరంగాల్లో వచ్చిన సానుకూల పరిణామాలు, ప్రత్యేకించి సాఫ్ట్ వేర్ జూమ్, కొత్త అవకాశాల్ని కల్పించింది. జనసామాన్యంలోకి వస్తు వ్యామోహం, డబ్బు వెంట పరిగెత్తటం, తక్షణ సౌఖ్యం, మొదలైనవన్నీ క్రమక్రమంగా వెండితెరవైపుకి పరిగెత్తడం నేర్పాయి. ఆ తరువాత బుల్లితెర కూడా వెండి తెరను దాటి ప్రభావం చూపింది. ప్రస్తుతం ఈ యుగంలో ఉన్నాం మనం.

## 2. నవలావస్తువు:

నవలావస్తువు రచయిత ప్రాపంచిక దృక్పథం మీద ఆధారపడి ఉంటుంది. రచయిత తాను ఎదిగిన వాతావరణం, పరిసరాలు అందించిన జ్ఞానం, లోకం తీరు, వ్యక్తుల భావాల మధ్య ఘర్షణ, వీటన్నంటిలో దృక్పథం ఏర్పరచుకుంటాడు. విశ్వనాథ అన్నట్లు 'జీవుని వేదన'; కృష్ణశాస్త్రిగారు అన్నట్లు 'ఒక్కొక్క వేదన కావ్యమౌను మరియు గానమౌను' అనే తీరుగా రచనావస్తు నవీకరణకి ప్రేరణనిస్తుంది.

''ప్రతిభావంతుడైన రచయిత స్వీయవిచక్షణని, విశ్లేషణను కూడా ఆ ప్రేరణకు అనుసంధించుకుంటాడు. వినిపిస్తున్న, కనిపిస్తున్న, గ్రహింపుకొచ్చిన సమస్యల నుండి దేన్ని ఎంత స్వీకరించాలి అనే ప్రశ్నకూ సమాధానం చెప్పుకొంటాడు. తాను నిర్మించబోయే నవల ప్రధానాంశం బీజ ప్రాయమైన వస్తువు రూపం దాలుస్తుంది. దాన్ని తరుముకుంటూ ఆ వస్తు కేంద్రకంగా నవల రాస్తే దాని ద్వారా ఆశించే పరమ

Cover Page

www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:9(1), September: 2022
Online Copy of Article Publication Available (2022 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2022
Publication Date:10th October 2022
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

ప్రయోజనమేమిటి? అనే ప్రశ్న రచయితని నిలవేస్తుంది. అంటే ఇటు వస్తువూ, అటు నవలా ప్రయోజనం తులనాత్మక పరీక్షకి లోనవుతాయి. వీటి ఆవశ్యకతా అనావశ్యకతల పరీక్ష పూర్తి అయి, రెండూ సమతూకంలో ఉన్నాయని తేలినప్పుడు రచయిత ఆ వస్తువుని స్వీకరిస్తాడు''. (నవలాకృతి. పుట.30)

భరద్వాజగారు సినీపత్రికల్లో ఉద్యోగం చేస్తున్న రోజుల్లో చలనచిత్ర రంగంలోని వెలుగునీడలనూ, కష్టసుఖాలనూ, వడిదుడుకులనూ మొత్తానికి చాలా దగ్గరగా చూశారు అందుకే ఆ ఇతివృత్తాన్ని ఎన్నుకుని పాకుడురాళ్ళు నవలగా పాఠకులకందించారు. (నవలాకృతి. పుట. 34) సినిమా రంగం అనేది ఒక చిక్కుపడిన దారపు ఉండవంటిది. వ్యవస్థాగతంగా అక్కడ అనేక భౌతిక అస్తవ్యస్థతలు, మనుషుల్లో మానసిక వైకల్యాలు. ఇవి రెండూ చాలామంది సాధారణ వ్యక్తుల్లో జీవనోత్సాహాన్నే తినేసే శక్తి కలిగినవి.

భరద్వాజగారు సినీరంగమనే దీపశిఖ పట్ల ఆకర్షితురాలై దాని చుట్టూ తిరిగి తిరిగి చివరికి శలభంలా హతమైపోయిన ఒక హీరోయిన్ మంగమ్మ ఎలియాస్ మంజరి – ఆత్మహత్యావిషాదాన్ని ఎన్నుకున్నారు. తద్వారా ఆ రంగంలోని చిమ్మచీకటినే బహుముఖంగా చిత్రంచారు. 'పాకుడురాళ్ళు' నవల 'మాధవరావు చెప్పిన కథ'తో ప్రారంభమై చివరకు మళ్ళీ మాధవరావు చెప్పిన కథతోనే ముగిసింది. (మొదటి రెండు అధ్యాయాలు, చివర ఒక అధ్యాయం) మధ్యలో మంగమ్మ/ మంజరి జరిగిన కథథ 33 అధ్యాయాల్లో వచ్చింది మాధవరావు చెప్పినదంతా సహజంగానే ఉత్తమ పురుష కథను మధ్యలోని అధ్యాయాల్లో ప్రథమ పురుష కథనం. దీన్నే సర్వసాక్షి కథనమూ అంటారు.

ఇతివృత్త నిర్వహణ అంటే ముడివజ్రాజన్ని సానపట్టడం. గొప్ప వస్తువూ, గొప్ప నిర్మాణ పథకం ఉన్నా రచయిత unskilled అయితే, అవి రెండు కూడా రచనని సాధారణంగా చేస్తాయి. పఠిత చదివి పక్కన పడేసే రచనని చేస్తాయి. రచయిత చింతనాపరుడు, అనుభవశాలి, రచనానైపుణ్యంతో చేయి తిరగినవాడయితే ఆ రచన పాఠకునిలో ఉత్సుకతనీ, ఉత్కంఠనీ కలిగించి చదివించే గుణాన్ని సంతరించుకుంటుంది. నవలకు ఈ చదివించే గుణాన్ని ప్రోది చేయగల విన్యాసాన్నే శాస్త్రీయంగా నవలాశిల్ప అంటారు. దీన్ని సాధించి మంచి నవలని సృజన చేయడానికి రచయిత దగ్గర చాలా పనిముట్లు ఉండాలి. ఉండడం మాత్రమే కాక, వాటిని ఎలా వాడుకోవాలో కూడా తెలిసినతనం, ఎరుక, తెలివి అంతా కలిపి తయారీనైపుణ్యం ఉండాలి. భరద్వాజగారు 'మంచికథ' అనే వ్యాసంలో దిక్సూచి మీకు దిక్కుల్ని చూపిస్తుందే గానీ, మిమ్మల్ని గమ్యస్థానానికి చేర్చదు. కాకపోతే, మీరు వెళ్ళవలసిన గమ్యం ఏ దిక్కులో వుందో చెబుతుంది. అక్కడకు వెళ్ళడమూ వెళ్ళకపోవడమూ అన్నది మీ సమస్య. అని విలువైన పలుకు పలికారు. ఇది పాకుడురాళ్ళు నవలకు చక్కగా అన్వయిస్తుంది.

Cover Page

www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:9(1), September: 2022
Online Copy of Article Publication Available (2022 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2022
Publication Date:10th October 2022
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf


ఇతివృత్త నిర్వహణలో రెండు మూడు ముఖ్యమైన రీతులున్నాయి. కథకాలక్రమంలో జరుగుతూ ఉంటే దాన్ని సరళరేఖ రీతి అంటారు. పాత్రల వయఃపరిపాకాన్ని బట్టి సన్నివేశాలూ సంఘటనలూ సాగుతాయి. కొన్ని నవలల్లో ప్రస్తుతం గతం ప్రస్తుతం రీతిలో కథనం సాగుతుంది. మరికొన్ని సందర్భాల్లో వ్యాఖ్యానాత్మక కథనరీతిని చూస్తాము. ఇక లేఖల్లో, డైరీల్లో సాగేరీతి మరికొన్ని సందర్భాల్లో కనిపిస్తుంది.

పాకుడురాళ్ళు ప్రస్తుతంలో మొదలై 15 ఏళ్ళ క్రితం జరిగిన గాథనంతా మాధవరావు చెప్పటం ద్వారా మళ్ళీ ప్రస్తుతానికొచ్చి ముగుస్తుంది. మధ్యలో మంజరి జీవన ప్రస్థానమంతా కాలక్రమంలో జరుగుతుంది. రచయిత, అనుభవజ్ఞులు, క్షేత్రస్థాయిలో సినీరంగాన్ని పరిశీలించినవారు కావటంతో ఆ రంగాల స్వరూపస్వభావాల వ్యాఖ్యానం అక్కడక్కడా చేసుకుంటూ కథని సాగించారు. అయితే ఈ వ్యాఖ్యానమంతా పాత్రల ఆధారంగా చేస్తారు. ఈ విశేషరీతి వలన నవలలో సంఘటన కూడా వ్యాఖ్యానానికి సమాంతరంగా కదులుతూ వుంటుంది. దీనివలన పాత్ర యొక్క ఉన్నత మానసిక స్థితో, హైన్య మానసిక స్థితో పాఠకుని మదిలో మెదులుతూ వుంటుంది. ఈ స్థితికి ప్రతిక్రియగా పాత్ర ప్రతిక్రియని కూడా పాఠకుడు ఊహించుకోగలుగుతాడు. ఉదాహరణకు –

"దానికేమిటి మార్గం? పబ్లిసిటీ! విరివిగా పత్రికల్లో ఎడ్వర్టైజ్ చేయించాలి, వేయించాలి. పాటికి పదిసార్లు న్యూస్ పడాలి. ఇదంతా చదువుకున్న వారికోసం. ఖర్మకాలి మనదేశంలో చదువుకొన్న జనాభా చాలా తక్కువ. ఎక్కువ భాగం సామాన్యులు. వీరే నిజమైన పోషకులు. థియేటర్లకు జనం వస్తే తప్ప డబ్బు వర్షం కురవదు. కానీ చాలా మందికి ఈ కిటుకు తెలియదు. వాళ్ళెంత సేపటికీ పిక్చరో అంటారో గానీ, పబ్లిసిటీ చూడరు... రిలీజ్ చెయ్యడానికి ముందే, డబ్బాలకోసారి తిరుపతి, అభిషేకం చేయించండి. లాభాల్లో ఇంత శాతమిస్తానని స్పష్టంగా మొక్కుకోండి. సక్సెస్ కాకపోతే నా చెవి కోయించుకొంటాను" అన్నాడు శర్మ. ఇటువంటి లోకసహజ రీతులను పాకుడురాళ్ళల్లో రచయిత ఇమిడ్చారు.

## 3. నవలాశిల్పం:

నేపథ్యం ఒక పరిస్థితిని తెలుపుతుంది. అది గతం కావచ్చు. ప్రస్తుతం కావచ్చు. గతం అయితే పోలికల్ని చూపుతూ మంచీ చెడుల్ని ధ్వనిస్తుంది. ప్రస్తుతమయితే ఒక సందర్భానికి పుష్టి కూరుస్తుంది. అప్పటి పరిస్థితికి ఒక శ్రుతిని వినిపిస్తుంది. నేపథ్య చిత్రణ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో జరుగుతుంది. మాధవరావు ఆ రోజుల్లో రంగులకు కూడా డబ్బులు ఉండేవి కావు. ఆలిచిప్పలు కాల్చి, వేడిగా ఉన్నప్పుడు నీళ్ళు చల్లి


Cover Page

www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:9(1), September: 2022
Online Copy of Article Publication Available (2022 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2022
Publication Date:10th October 2022
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

మెత్తగా నూరి కొబ్బరినూనెలో కలిపి రంగుగా పూసుకొనేవాళ్ళమని, జనపనారను రంగులో ముంచి విగ్గులుగా చేసేవారమని తన అనుభవాలను చెబుతాడు.

ఒకసారి మంజరి విదేశీ పర్యటనకు ముందు ఒక ప్రెస్ మీట్ పెడుతుంది. ఒక రిపోర్టర్ మన సినిమా పరిశ్రమకు మీ పర్యటన ఎలా లాభిస్తుంది? అనే ప్రశ్న వేస్తే అప్పుడామె మనదేశ సంస్కృతీ, నాగరికత గురించో, ఇతర దేశాల సంస్కృతి నాగరికతల గురించీ చెప్పి నాకు గానీ, నన్నీ స్థాయికి తెచ్చిన పరిశ్రమకుగానీ, నా జాతికి గానీ మచ్చతెచ్చే ఏ పనీ చేయనని మీకు హామీనిస్తున్నానని అని చప్పట్లు కొట్టించుకుని ఆ పైన దేశాల మధ్య జాతుల మధ్య పరస్పరావగాహన ఏ విధంగా సన్నగిల్లుతున్నదో చెబుతుంది. ఆమె మాటలన్నీ ప్రేమ్‌హుడ్ డైలాగుల తరహా అయినా సంస్కృతీ నాగరికతల నేపథ్యం కొంతమేర వెల్లడయింది. భరద్వాజ గారికి పాత్రికేయుడుగా సినిమా తారల ఉద్ఘాటనలు, బోలు, ప్రకటనల గురించి బాగా తెలుసు కనుక ఇటువంటి నేపథ్యాన్ని తెలిపారు.

## 4. పాత్రచిత్రణ:

పాకుడురాళ్ళులో మంగమ్మ నవల మొదట్లోనే సంఘనీతి అనే మర్యాదాచట్రాన్ని వదలించుకొని బయటపడి మన ముందుకొచ్చిన పాత్ర. తరతరాల పరంపరగా మనం దేన్నయితే విలువైనదిగా పరిగణిస్తూ ఉన్నామో ఆమె వద్ద దానికి విలువ లేదు. నలభై ఏళ్ళ వేశ్యమాత నడిపే కంపెనీలో ఆ వ్యాపారంలోకి దిగి వున్న పదిహేను, పదహారేళ్ళ పడుచువారే. తర్వాత కళామండలిలో వేషం వేయడానికి తీసుకురాబడినప్పుడు మంగమ్మ - నాగమణి కొంగుచాటుబిడ్డ రామచంద్ర మాటల్లో ముడి వజ్రం. భయభక్తులు కలిగిన పిల్లలా జంకు గొంకులు కనపడతాయి. కానీ, అనుభవాలు, ఇచ్చిన లోలోపలి గడుసుదనం మాటల్లో వ్యక్తం చేయగలిగిన యువతే చాలా రోజుల రిహార్సల్స్ తర్వాత ఒక రోగి మాధవరావు మంగమ్మని అడుగుతాడు. నాగమణి ఏమవుతుంది? అని ఠక్కున ఎదురు ప్రశ్న వేస్తుంది. మీరేమనుకుంటున్నారు? అని! మీ అమ్మ కాదా? అంటే మీరేమన్నా డబ్బిచ్చారా? అని మాటని పక్కకి లాగుతుంది. తన మాటల్లోనాగమణి డబ్బు మనిషఇ అని తేల్చి, తానెలాంటది దుర్భర పరిస్థితుల్లో ఉన్నదో చెప్పకయే చెప్పుకుంటుంది.

గడసరి లక్షణాలూ, మాట చాతుర్యం వున్న మనిషి అయినా, మంగమ్మ బతుకు భయం కలిగిన స్త్రీ. రమారమి నెలరోజుల నుండీ మంజరి చేస్తున్న సినిమా కంపెనీలన్నీ ఈగలు తోలుకుంటున్నాయి. అనుకోని విధంగా ఆవిడ ఆరోగ్యం దెబ్బతిన్నది. ఆపరేషన్ జరగలేదన్నమాదటేగానీ, అంతకుమించిన హడావిడి చాలా అయింది. దాదాపు అన్ని సినిమా పత్రికలూ ఆవిడ సుస్తీ గురించి పతాక శీర్షికలతో ప్రకటించాయి. చదవగానే పతిత

Cover Page

www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:9(1), September: 2022
Online Copy of Article Publication Available (2022 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2022
Publication Date:10th October 2022
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

మనస్సులోనూ హడావిడి, ఏం జరగనున్నదో అనే భావనలు కలుగుతాయి. ఇలాంటి మంచి ఎత్తుగడలో సంఘటనలు వాటంతటవే స్ఫురిస్తాయి. జరుగుతాయి. తాను ఎరుగని సంభవాలు ఏవో చదువరి భావనలో దృశ్యమానం చేస్తాయి; రచనలో ఈ గుణ విశేషం వలన చదువరి కథాకథనంతో మమేకమై, ఇతివృత్తంతో తానూ నడక సాగిస్తాడు. ఇలాంటి ఇతివృత్త నిర్వహణతో పాకుడురాళ్ళు నవలని పాఠకుల అపూర్వ ఆదరణకి యోగ్యం చేశారు. భరద్వాజగారు పత్రికలో సీరియల్ అవుతున్నప్పుడు చదువరులు నవల మోహంలో పడిపోవడానికి గల అనేక కారణాల్లో ఇది కూడా ఒకటి. (అద్యతన దృష్టి. పుట. 61-62)

ఒక నవలలోని పాత్రలు ఫోటోగ్రాఫుల సంపుటి కాదు. లేక ఒక వ్యక్తికి సంబంధించిన ప్రశ్న పరంపరల శైలలి కాదు. రచయిత ఊహాచిత్రాలే అయినా, వారందరూ వాస్తవజీవులు. జీవితాన్ని లోతుగా చూచి అన్వయించే నైపుణ్యం గల రచయిత ఆ పాత్రలకు ప్రాణం పోస్తాడు అంటాడు. ఇలా ఎప్రిన్ బర్గ్ - Create your characters, give them a time and place to exist in and leave the plot to them the imposing of action on them is very difficult, since action must spring out of teh temperament with which you have endowed them. At beast there will be a compromise between the narating line you have dreamed up and the course of action preferred by the characters. Finally though it must seem that action is there to illustrate character, it is character that counts అంటారు. Anthony Burgess అనే విమర్శకుడు నవలా రచయిత పాత్ర పోషణలో ఈ నిర్వచనానికి దగ్గర కనిపిస్తుంది. నవలలో ఒక పాత్ర చదువరికి బాగా పరిచయమైన మామూలు మనిషే అనిపిస్తూ వుంటుంది. కానీ, క్రమేణా ఇంకా వివరాలు తెలుస్తున్న కొద్దీ ఆ మామూలు మనిషిలో ప్రత్యేకత, విలక్షణం బయటపడి అవి కొత్త వెలుగుని ప్రసరిస్తాయి. అందువలన ఆ పాత్ర చదువరి మనస్సులో స్థిరత్వం పొంది, పదే పదే గుర్తుకొస్తూ వుంటుంది. నవలకి శాశ్వతత్వాన్ని కూరుస్తుంది. (నవలాకృతి. పుట.83)

మంగమ్మ నవ్యాంధ్ర కళామండలి మూతపడినప్పుడు తన భవిష్యత్తు గురించిన దిగులుతో ఏడుస్తుంది. మంగమ్మ వీడ్కోలు సందర్భంలో రామచంద్రం, మాధవరావు ముందు మరోసారి బావురుమంటుంది. 'ఈ ఋణం ఎలా తీర్చుకోను' అని బోరున ఏడుస్తుంది. స్వభావరీత్యా లోపలికి మనిషి మంగమ్మ, అంతరాంతరాల్లో ఆమెకు అనేక సందేహాలు, అనుమానాలూ, కాలక్రమేణా ఆమె వయసుకు మించిన తెలివీ, అందచందాలూ, నటనాశక్తీ, బతకనేర్చినతనం, చాకచక్యం ప్రోదిచేసుకున్నా ఈ స్వభావం మాత్రం స్పష్టమవుతూనే ఉంటుంది. మంజరిగా మారిన తర్వాత సినిమారంగ ప్రస్థానంలో గతుకుల నడక అంతటా ఈ గుణం బహిర్గతమవుతూనే ఉంటుంది.

తొలిసారి ప్రెస్ మీట్ పెట్టాడు చలపతి. 'కొరడా' పత్రికవాడు తెలివిగా ఐదొందలు డిమాండ్ చేశాడు. ఆమె గురించి మంచిగా రాయడానికి. చలపతి సినీరంగంలో

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:9(1), September: 2022
Online Copy of Article Publication Available (2022 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2022
Publication Date:10th October 2022
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf



నెగ్గుకురావాలంటే వచ్చే వాళ్ళతో కలుపుగోలుగా ఉండమని సలహా ఇస్తాడు. ఆంతర్యం అర్థమయి శోష వచ్చిన దానిలాగా మంచం మీద కూలబడింది. ఇదేదో పద్మవ్యూహంలాగా వుంది. ఏదీ నాకు తెలియడంలేదు అనుకుంటూ భయపడుతుంది. జయాఫిలింస్ ఫైనాన్షియర్ మెహతాని లొంగదీసుకుంటే నీ రథానికి ఈ రంగంలో అడ్డేలుదు అంటాడు చలపతి. చలపతి ఉద్దేశాన్ని ఎప్పుడో పసిగట్టింది మంజరి ఇలా ఎంతమందితో తను చనువుగా వుండాలో బోధపడదు. వీరందరి అవసరమూ తనకుఉంటుందనీ, వీరి దయాధర్మాల మీద తన భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ముందుగా తెలిస్తే అసలు సినీరంగంలోకి రాకనే పోవునేమో! తీరా వచ్చాక - మొలంటుదాకా దిగబడిపోయాక వెనక్కురావడం కన్నా పూర్తిగా మునగడమే ఉత్తమం. ఈ రంగంలో అట్టహాసం, ఆడంబరం, కుహనా తత్వం నక్కజిత్తులమారితనం, తలలు మారుస్తూ తిమ్మిరి తెమ్మని చేయడం ఈనాటి అవసరాలు అన్నీ గ్రహింపుకు రాసాగాయి. అయితే మంజరికి ప్రతికూల సందర్భాల్లో ధైర్యమూ ఎక్కువే. మనుషులతో గేమ్స ఆడటంలో, మంజరి చాతుర్యంకూడా ఎక్కువే. పురుషుడి బలహీనతలేమిటో, ఎప్పుడు వాటిని లాభసాటిగా వాడుకోవాలో మంజరికి క్షుణ్ణంగా తెలుసు. మంజరి స్వేచ్ఛా ప్రవర్తన, స్వేచ్ఛా ప్రవృత్తి కృత్రిమమైన కదలిక, విచ్చలవిడి శృంగారం, ఇక చాలు తీసుకోలేని పరిస్థితి  నిస్సహాయస్థితి. అంచెలంచెలుగా పాతాళంలో పడిపోయింది. చివరికి ఆత్మహత్యతో జీవితాన్ని ముగించిది. మౌలికంగా మనిషఇ పరంగా అంతా స్వయంకృతాపరాధం అంటే కాదని ఏ వ్యవస్థకో చర్చల్లోకి లాగడం నప్పదు.

తన సాంఘిక జీవితానికో మానసికపరమైన ఆంతరిక జీవితానికీ సమన్వయం కుదరక, ఒక అపసామాన్య మనస్తత్వాన్ని పెంచుకున్నది మంజరి. అంటే మంజరి తన జీవితాన్ని తాను కృత్రిమంగా విభజించుకొన్నది. ఆ విభజనలో కళ్ళకూ, మనసుకు కళగా తళతళగా కనిపించినా ఆకర్షణీయమైన, పగిలిన గాజు పెంకుని పట్టుకుని ఆడుకున్నది, సాముచేసింది. ఆమె పట్టింది ముళ్ళదారి. ఆమె ప్రవేశించింది కత్తులబోను.  ఆమె పరాజిత. ఆమె గాథ ఒక ఫెయిల్యూర్ స్టోరీ!

మంజరి పాత్ర చిత్రణలో అనుభవశాలి అయిన భరద్వాజగారు నవల మొదట్లో మంగమ్మని positive characterగా ప్రవేశపెట్టి, క్రమేపీ active and aggressive character ని చేసి, ఆమె స్వప్న సౌధారోహణలో పాకుడురాళ్ళ మీద జారిపడిన వాస్తవాన్ని అద్భుతంగా ఆవిష్కరించారు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:9(1), September: 2022
Online Copy of Article Publication Available (2022 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2022
Publication Date:10th October 2022
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf



## 5. సన్నివేశ కల్పన:

కథను ఓ దృశ్యనాటికతో ఉపమిస్తే పాఠకులే ప్రేక్షకులు. ఆ పాఠకుల మనోవీధే రంగస్థలం. ఆ ఆరుబయలు రంగస్థలం మీద కథకుడు తన ప్రారంభ విన్యాసాలతో నాందీ వాచకం పలుకుతాడు. వాతావరణ చిత్రణతో తెరలు దించుతాడు. పాత్రల్ని ప్రవేశపెడతాడు. కథ సాగుతుంది. ముగింపు భరతవాక్యంతో తెరజారిపోతుంది. అని నవలకూ అన్వయించే సూక్తి ఇది.

ఇతివృత్తానికీ దాని దర్శనీయతకు మధ్య ఉండే కార్యకారణ సంబంధం వలన సన్నివేశాలూ సంఘటనలూ ఆవిష్కరింపబడతాయి. నవలలో చిత్రితమయ్యేది జీవిత ప్రయాణమే. జీవితం చాలామంది అనుకొనేటట్లు స్థిరమైనదీ కాదు. రూళ్ళ కర్రా కాదు. సరళరేఖా కాదు, నిర్దిష్టమైన పద్ధతిలో సాగేదీ కాదు. దానిగమనం బాట ఎగుడుదిగుళ్ళతోనూ, వంకర టింకర్లతోనూ ఉంటుంది. కారణం వలన వాస్తవ జీవితాన్ని చిత్రించే నవలలోనూ ఈ జిగ్ బ్లాగ్ తప్పదు. దీని ప్రతిఫలనమే నవలల్లోని సన్నివేశాల్లోనూ సంఘటనల్లోనూ ప్రతిఫలిస్తుంది. తాయారు మరణాన్ని రచయిత నర్తిస్తూ యథార్థమైన సానుభూతి కోసం మానవాత్మ ఎంత క్షోభించిపోతుందో అప్పుడు సన్నివేశ కల్పనలో, స్థల కాలాల ఐక్యత చక్కగా నిర్వహింపబడుతుంది. సన్నివేశ కల్పన, సంఘటన సృష్టి, అనే రెండు శిల్పగుణ విశేషాలూ, అనుభవజ్ఞుడైన రచయిత చేతిలో నైపుణ్యంతో మిశ్రీకరింపబడతాయి. దృశ్యీకరణ విధానంతో రచయిత చదువరి ఊపిరిని ఉగ్గబట్టుకొనేటట్టు చేస్తాడు. ఇదే కళాత్మక ప్రతిభ.

## 6. నవలాశిల్పం-వర్ణన:

రచయిత ప్రతిభ వర్ణన వలన తెలుస్తుంది. కానీ నవలాశిల్పంలో వర్ణనల ఆవశ్యకతని చులకన చేయటం ఇటీవలి సాహిత్య ధోరణుల్లో విస్తృతంగానే కనిపిస్తుంది. దీనికి కారణంగా వర్ణనలు కథాగమనంలో వేగానికి అడ్డుపడుతాయని, ఉత్కంఠకి భంగం కలిగిస్తాయనీ, అవి రచయిత చొరబాటు అని కొందరి అభిప్రాయం. అయితే వర్ణన సందర్భోచితమూ, సహజోత్పన్నమూ అయినప్పుడు దాన్ని నవలాశిల్పగుణ విశేషంగా ఆహ్వానించవలసిందే వర్ణన ముఖ్యంగా రచయిత జ్ఞానస్థాయినీ బట్టి, ఆ రచయిత ఉద్దేశించుకున్న పఠిత సంస్కృతీ సంస్కారాల స్థాయినీ బట్టి, కథాకథనంలో ఆ తర్వాత సంభవాలకి దీని అవసరాన్ని నిర్దేశితమవుతుంది.

Cover Page

www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:9(1), September: 2022
Online Copy of Article Publication Available (2022 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2022
Publication Date:10th October 2022
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

## 7. నవలాముగింపు:

నవలంతటి ఒక జీవిత దృశ్యం సంపుటిలో చివరి అధ్యాయాల్లోకి వచ్చేసరికి ఒక ఉత్సాహం, ఉత్కంఠ ఉంటుంది. దీన్ని పట్టు అంటారు. సాహిత్య సాంకేతిక పరిభాషల్లో క్లైమాక్స్.

నవల క్లైమాక్స్ లో మంజరి దొంగనోట్ల వ్యవహారంలో పోలీసుల బారిన ప్రమాదంలో పడకుండా ఉండడానికి సక్సేనానికి కలవటానికి రావటం దగ్గర మొదలైంది. అతను ఆమెను అడుగుతాడు. నీకే ఇబ్బంది కలక్కుండా చూస్తాను. నాదీ పూచీ మరి నాకేమిస్తావ్?'' అని ఏదైనా సరే అంటుందామె. ఫలానాచోటుకి రమ్మని అడ్రస్ ఇస్తాడు. అక్కడ బ్లూఫిలిం వ్యవహారం నడుస్తుంది. వాటిలో నటించేవారిలో మంజరి స్నేహితురాళ్ళు ఎవరెవరున్నారో కూడా పేర్లు చెబుతాడు. మంజరి ముఖం పాలిపోయింది. కళ్ళల్లో భయపు ఛాయలు అల్రాడాయి. మేకప్ చెరిగింది. సరిచేసుకుంటాను అన్నది గొంతును స్వాధీనంలోకి తెచ్చుకుంటూ.

'ఏం జరిగింది మంజరికి ఆమె ఆ బ్లూఫిల్మ్ లో నటించిందా? ఇదే ఉత్కంఠ'.

35వ అధ్యాయం పూర్తయింది. మొదటి రెండు అధ్యాయాల తర్వాత సర్వసాక్షి కథనంలో సాగిన కథ ఇక్కడితో అయింది. 36వ అధ్యంయ అంతా మళ్ళీ మాధవరావు చెప్పిన కథ వస్తుంది.

మాధవరావు మంజరి రాసిన ఉత్తరం చూసుకుని ఎంతో దీనంగా ఆమెను కలవటానికి వచ్చాడు. అతన్ని రిసీవ్ చేసుకుంది. రాజభవనంలాంటి ఇంటికి తీసుకువెళ్ళింది. చలపతి గుర్తుపట్టాడు. మంజరి భాగ్యాన్నీ, వైభోగాన్నీ చూసి అతను అసూయపడిన మాట నిజమే! కారులో మాధవరావుని ఎక్కించుకుని బయటికి బయల్దేరింది. ఆమె చూపులూ ముళ్ళకంపలాంటి బతుకుతీరూ గురించి మాటలు సాగాయి కథలో విడుపు మొదలైంది.

జోరున వర్షం. నాకు బతుకులో సుఖం ఎక్కడ తప్పిపోయిందో మీరు కనుక్కుంటారని అదంతా చెబుతున్నానంటుంది. నీకు సంబంధం లేని విషయాలను గురించి నువ్వనవసరంగా ఆలోచించి సగం పాడైపోతున్నావనుకొంటాను. నీ సంగతేదో నువ్వు చూసుకో. లోకం మరమ్మతు చేయడానికి చాలామంది వున్నారు. వారి పనులు వారిని చెయ్యనివ్వు అని సలహా ఇస్తాడు.

కారు గుడిసెల ముందు ఆగింది. హఠాత్తుగా కారు తలుపు తెరుచుకొని, మంజరి రోడ్డు మీదకి ఉరికింది. తానూ దిగాడు. పక్కనే ఉన్న గుడిసె తలుపు తీసుకుని లోపలికెళ్ళింది. ఓ నడివయసు స్త్రీ గోడకు చేరగిలబడి నొప్పులు పడుతూ ఉంది. పై నుంచీ వర్షపు నీరంతా ధారల కింద గుడిశెలో పడుతున్నది.

Cover Page

www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:9(1), September: 2022
Online Copy of Article Publication Available (2022 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2022
Publication Date:10th October 2022
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

పావుగంటకల్లా మంజరి కారులోకి వచ్చింది. ఆవిడ వంటి నిండా రక్తం మరకలు. గుడ్డలన్నీ నీరు వోడుస్తున్నాయి. ఉద్వేగాన్నీ, అణుచుకుంటూ, అలాగే కారు డ్రైవ్ చేస్తూ ఇంకొచ్చింది. జీవితంలో విసాదం డబ్బు లేకపోవడం కాదు. మనల్ని ప్రేమించే వాళ్ళు లేకపోవటం మనం ప్రేమించడానికి ఎవ్వరు దొరక్కపోవడం. మీరు లైట్ గా తీసుకోకండి! లేనిది అక్షరాలా అనుభవించి చెబుతున్నారు. ఆ తల్లి ఇందాక ప్రసవించినావిడ గుడ్డల మిల్లులో పనిచేస్తున్న ఉదయం కూడా పనిలోకి వెళ్ళింది. మిన్నువిరిగి మీదపడినా పని మానేందుకు లేదు. ఏ పూట మానితే ఆ పూట పస్తు, బహుశా ఆ పసిబిడ్డకు సరైన ఆలనా పాలనా ఉండకపోవచ్చు. ఉండదని ఆ తల్లికీ తెలుసు. తమలాగా తమ బిడ్డ కూడా కూలీగా బతకాలనీ తెలుసు. అయినా ఆ బిడ్డను రొమ్ముల కదుముకొని, కళ్ళల్లో కళ్లుంచి చూసేప్పటి తల్లి ఆనందం సంతృప్తి ఏ మేడలూ ఏ కార్లు, ఏ రత్నహారాలూ, ఇవ్వలేవనుకొంటాను. మరేమంటారు? అన్నది మంజరి.

సరిగ్గా అదే సమయానికి సక్సేనా ఫోన్ వచ్చింది. అతనితో ఫోనులో దీనంగా, ఏడుపుగొంతుతో మాట్లాడుతుంది. సారాంశం అతనామెను బ్లూఫిల్మ్‌లో బిగించి, బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు. మాధవరావుని కిందికి వెళ్ళి పడుకోమంది. మంజరి కళ్లల్లో నీరు సుడులు తిరగడం, పెదవులు వణకడం నేను గమనించాను అంటాడు మాధవరావు. పరిస్థితి స్పష్టాస్పష్టంగా తెలుస్తూ వున్నది. మంజరి అసహాయతా అడకత్తెరలో పోకచెక్క అయిందనీ అనిపిస్తూనే ఉంది. ఉదయానికల్లా చచ్చి పడున్నది! ఆ తర్వాత వివరణాత్మక జీవిత వ్యాఖ్య వస్తుంది. ఇదే ముగింపు నవల పూర్తి అవుతుంది. (పాకుడురాళ్ళు)

నవలలో ఆ సందర్భంలో అక్కడ ఉన్న పాత్రలతో పాటు, చదువరి కూడా చేష్టలు దక్కి గుక్కతిప్పుకోలేక నిలిచిపోతాడు. అందుకు కారణం భరద్వాజగారి శైలి. భరద్వాజగారు సాహితీవేత్త మాత్రమే కాదు; గొప్ప తత్త్వవేత్త కూడా. బతుకుపొరల్లో ఎక్కడెక్కడ మానవాత్మ ఘోష. ఆక్రందన ఉంటుందో తెలిసి, మనిషి అంతర్వీక్షణని పట్టుకోగలిగిన నిశిత పరిశోధకుడు. అందుకే నవలలో ఆ తాత్వికతని అంతర్లయగా నిబిడీకృతం చేయగలిగారు. పాకుడురాళ్ళు నవల సాధించిన అనేక విజయాల వెనుక ఉన్న కారణం - రావూరి భరద్వాజగారు చూసిన తెరవెనుక జీవిత చిత్రణమే.

మంగమ్మ చుట్టూ చాలామంది అమ్మాయిలు చేరు. మధ్య హాల్లోకి వచ్చేసరికి అయిదారుగురు మగవాళ్ళు కూచుని వున్నారు. ఎంతో ఖరీదైన దుస్తులు. ఒకతను రూపాయల కోట్ల కట్టలు పైకి కనిపించేలా పెట్టుకున్నాడు. ఆయన మంగమ్మని చూస్తూనే కళ్ళింత చేసుకున్నాడు. ఒసారి ఒళంతా కుదుపుకొని, మంగమ్మను చూపులతో తడిమేస్తున్నాడు. నిన్నెక్కడో చూశాను అన్నాడతను.

Cover Page
www.ijmer.in
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:9(1), September: 2022
Online Copy of Article Publication Available (2022 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2022
Publication Date:10th October 2022
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

మంగమ్మను చూపులతో కట్టేస్తూ, వాడి అభినయాన్ని చూసిన తర్వాత కాస్సేపు ఏడిపించాలనిపించింది. మంగమ్మకు నవ్వుతూ అతనికి తగిలేంత దగ్గరగా వచ్చింద. ఉత్తినే పమిట సరిచేసుకుంది. సిగ్గుపడుతున్నట్లుగా తలను దించుకుని గబగబా బయటికొచ్చింది. రాజమణి వసంత లోలోపల చచ్చేంత నవ్వుకున్నారు. అతగాడు కుర్చీలో ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నాడు. ఈ కథన క్రమంలో ఒక విలక్షణమూ, వైచిత్రీ కలిసిన దృశ్యం మన కళ్ళముందుకు తెచ్చారు రచయిత. వేశ్యాగృహంలో జరిగే భాగోతానికి మంచి హాస్యపు వన్నెలద్దారు. ఇదీ శైలీ విశేషం.

నవలలో సంఘటనాత్మకంగా వివిధ సన్నివేశాల్లో మంజరి, నాగమణి, చలపతి, కల్యాణి, రాజమణి, మాధవరావు, రామచంద్రం, వసంత, శర్మ వంటి విభిన్న మనస్తత్వాలు కలిగిన మనుషుల మూర్తిచిత్రణని ఉత్కంఠభరితం చేశారు భరద్వాజగారు. (వ్యాస నందనం. పుటలు. 57-58)

తళుకు బెళుకులు, రాజమందిరాలు, వేలకొలది అభిమానులు ఆహ్లాదకరమైన ప్రదేశాలు, పొగడ్తలు వీటిమధ్య వెలిగిపోయేది సినిమారంగం. ఇవ ఒక రంగుల వల, పెద్ద ఊబి. ఒకసాలెగూడు. అందులో చిక్కుకోవద్దనే హెచ్చరిక నవలలో కనిపిస్తుంది. అంతేకాదు. భ్రమింపచేసే పాకుడురాళ్ళపై కాలుపెడితే కిందిక జారిపోవడమే కాని మరొకటి లేదని గుర్తుచేసేదే పాకుడురాళ్ళు నవల.

పారిశ్రామికీకరణలో భాగంగా రంగుల ప్రపంచంలో వెలిగిన సినీమాయాలోకంలో నాటి సమాజమే కాక నేటి సమాజం కూడా ఎలా ప్రభావితం అయ్యింది, అవుతుందో ఈ నవల ద్వారా తెలుసుకోవచ్చు; ప్రజలు ఒక వాస్తవ పరిస్థితిని గ్రహించవచ్చు.

## ఉపయుక్త గ్రంథసూచి:

1. ఇనాక్, కొలకలూరి. సమీక్షణం. 1987; జ్యోతి గ్రంథమాల. హైదరాబాద్.

2. ఎ.బి.కె. సాహిత్యకీయాలు. 1998; ప్రగతి పబ్లిషర్స్. హైదరాబాద్.

3. భరద్వాజ, రావూరి. పాకుడురాళ్లు. 2013; విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరబాద్.

4. విహారి. నవలాకృతి. 2021; జైనీ క్రియేషన్స్. హైదరాబాద్.

5. శివశంకర్, పాపినేని. నిసర్గ. 2019; నవచేతన బుక్ హౌస్. హైదరాబాద్.

6. సుజాతారెడ్డి,ముదిగంటి. అద్యతన దృష్టి. 2014; రోహణమ్ ప్రచురణలు. హైదరాబాద్.